క్లుప్తంగా

క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు ఎంపికలు

సాక్షినెట్‌వర్క్: రాష్ట్ర క్రీడా సాధికార సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని హకీంపేటలో కొనసాగుతున్న క్రీడా పాఠశాలలో 4, 5వ తరగతుల్లో ప్రవేశాల కోసం ఎంపికలు నిర్వహించనున్నట్లు మండలాల్లోని సంబంధిత అధికారులు శనివారం ప్రకటనలు విడుదల చేశారు. ఉదయం 9 గంటల నుంచి పలు క్రీడలను ఏర్పాటు చేసి ప్రతిభ ఆధారంగా ఎంపిక చేయనున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు తమ పాస్‌పోర్ట్ సైజు ఫొటో, ఆధార్ కార్డ్, కుల ధ్రువీకరణ జిరాక్స్‌లు, సంబంధిత స్టడీ సర్టిఫికెట్‌లతో ఎంపిక చేసిన పాఠశాలకు హాజరుకావాల్సి ఉంటుంది. ఈ నెల 4, 5 తారీకుల్లో కరకగూడెం మండల విద్యార్థులు కరకగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో, చర్ల మండల విద్యార్థులు చర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, దుమ్ముగూడెం మండలం విద్యార్థులు రేగుబల్లి ఆశ్రమ పాఠశాలలో, భద్రాచలం విద్యార్థులు భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో హాజరుకావాల్సి ఉంటుంది. పూర్తి వివరాల కోసం ఆయా పాఠశాలను సంప్రదించాలి.

విప్ కృషితోనే పోడు పట్టాలు

పినపాక: ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రేగా కాంతారావు కృషివల్లే పోడుకు పట్టాలు వచ్చాయని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి అన్నారు. శనివారం మండల పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. రేగా కాంతారావు అసెంబ్లీలో పోడు సాగుదారుల తరపున ప్రశ్నించి పోడు పట్టాలు వచ్చేదానిలో కీలక పాత్ర పోషించారని అన్నారు. మండలంలో సుమారు 2000 మందికి పోడు పట్టాలు అందిస్తున్నామన్నారు. నేడు మండలంలోని 23 పంచాయతీల్లో పోడు లబ్ధిదారులు పోడు సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపీపీ గుమ్మడి గాంధీ, సొసైటీ చైర్మన్ రవి శేఖర్ వర్మ, ఆత్మ చైర్మన్ భద్రయ్య, సర్పంచ్‌లు నరసింహారావు, రజిని పాల్గొన్నారు.

బదిలీ అధికారికి సన్మానం

మణుగూరురూరల్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో పని చేస్తూ.. బదిలీ పదోన్నతిపై కొత్తగూడెం డైరెక్టర్ పీఅండ్‌పీ కార్పొరేట్‌కు ఏజీఎంగా వెళ్తున్న ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్‌ను ఏరియా జీఎం దుర్గం రామచందర్, అధికారులు, ఉద్యోగులు శనివారం జీఎం కార్యాలయంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా జీఎం రామచందర్ మాట్లాడుతూ.. ఉత్పత్తి, ఉత్పాదకతల లక్ష్య సాధనలో లలిత్‌కుమార్ చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. ఏజెంట్ (కేపీయూజీ) జి.నాగేశ్వరరావు, ఏజీఎం (సివిల్) వెంకటేశ్వర్లు, రక్షణ అధికారి వెంకటరమణ, ఏరియా ఇంజనీర్ నర్సిరెడ్డి, మణుగూరు ఓసీ ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాసచారి, డీజీఎం (పర్సనల్) రమేష్, డీజీఎం(ఐఈడీ) వెంకట్రావు, పీఏటూ జీఎం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

6 నుంచి నిరవధిక సమ్మె

అశ్వారావుపేట: గ్రామపంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్యానికి నిరసనగా ఈనెల 6 నుంచి నిరవధిక సమ్మె నిర్వహించనున్నట్లు ఉద్యోగ కార్మికుల జేఏసీ జిల్లా చైర్మన్ ఏజే రమేష్ అన్నారు. శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన పంచాయతీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనంతో సహా పలు రకాల సమస్యల పరిష్కారం కోరుతూ సమ్మె నిర్వహించనున్నట్లు తెలిపారు. పిట్టల అర్జున్, మూల అప్పన్న, కేసుపాక నర్సింహారావు, పద్మ, సతీష్, నందు, మల్లయ్య, భూషణం పాల్గొన్నారు.

సీపీఎంను ఆదరించండి

దుమ్ముగూడెం: భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధి కోసం సీపీఎంను ఆదరించాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు కోరారు. శనివారం దుమ్ముగూడెం గ్రామంలో సీతాలత అమ్మవారి కల్యాణ మండపంలో జరుగుతున్న దుమ్ముగూడెం, చర్ల మండలాల పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతుల్లో రెండో రోజు ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. పలు విభాగాల్లోని ప్రజాసమస్యలపై నిరంతరం సీపీఎం పోరాటం చేస్తోందన్నారు. పార్టీ సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్, మండల కార్యదర్శి కారం పుల్లయ్య, చర్ల మండల కార్యదర్శి కారం నరేష్, యలమంచి వంశి, మర్మం చంద్రయ్య, బందెల చంటి, శ్రీను బాబు, మచ్చ రామారావు, సతీష్, నరసింహారావు, చర్ల, దుమ్ముగూడెం మండలాల పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పనులు కల్పించాలి

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలోని భవన నిర్మాణ కార్మికులు పని దొరక్క పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందని, దీనిని దృష్టిలో ఉంచుకుని భద్రాచలం పట్టణంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద భవన నిర్మాణ కార్మికులకు పని చూపించాలని సీఐటీయూ భద్రాచలం పట్టణ కన్వీనర్ ఎం బి.నర్సారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని వివిధ కార్మిక కూడలి వద్ద జరిగిన జనరల్‌బాడీ సమావేశాలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నాయకులు నకరికంటి నాగరాజు, చింతలపూడి రమేష్, రాజబాబు, హీరాలాల్, కార్మిక సంఘ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

సామాజిక సేవల్లో మేటి

- విద్య, వైద్యానికి పెద్దపీట
- మౌలిక వసతుల కల్పనకు కృషి
- 'రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా' పేరుతో కార్యక్రమాలు



ప్రభుత్వ పాఠశాల విద్యార్థినికి సైకిల్ అందజేస్తున్న క్లబ్ ప్రతినిధులు



ఉపాధి కల్పన కోసం చెక్కు అందజేస్తూ..

సండే స్పెషల్

బూర్గంపాడు: ఐటీసీ అనుబంధ రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా సామాజిక సేవలలో దూసుకుపోతోంది. విద్య, వైద్యం, మౌలికవసతుల కల్పన, పేదరిక నిర్మూలన తదితర కార్యక్రమాలతో ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకుంటోంది. ఐటీసీ అనుబంధ రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా జిల్లాలోని అనేక ప్రభుత్వ పాఠశాలల్లో మౌలికవసతుల కల్పనకు చేయూతనందిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రహరీలు, అదనపు తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణాలు చేపడుతోంది. అదేవిధంగా బాలిక విద్యను ప్రోత్సహించేందుకు ప్రతిఏటా ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుకుని మంచి మార్కులు సాధించిన విద్యార్థినులకు ఉన్నత చదువులకు నగదు ప్రోత్సాహకాలను అందిస్తుంది. దూరప్రాంతాల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు వస్తున్న బాలికలకు సైకిళ్లను అందిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ విద్యను అందించేందుకు అవసరమైన సామగ్రిని అందిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వైద్యశిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు.బూర్గంపాడు, భద్రాచలం పరిసర గ్రామాల్లో వైద్యశిబిరాలను ఏర్పాటు చేసి ఉచిత వైద్యసేవలను అందిస్తున్నారు. రోగ నిర్ధారణ పరీక్షలతో పాటుగా క్యాన్సర్ వంటి పెద్దజబ్బులకు స్క్రీనింగ్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆరోగ్య పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తు ప్రజలను చైతన్యపరుస్తున్నారు. ఐటీసీలో పనిచేసే కార్మికులు అనారోగ్యానికి గురైతే వారికి ఆర్థిక చేయూతనందిస్తు దాతృత్వం చాటుకుంటున్నారు. వికలాంగులకు అవసరమైన వీల్‌చైర్లు, త్రీవీలర్ మోటార్‌సైకిళ్లను ఉచితంగా అందిస్తున్నారు. వారికి ఉచిత బస్‌పాసులను అందించి ప్రయాణఖర్చులను మిగుల్చుతున్నారు. ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు, వితంతువులకు కుట్లు అల్లికలలో శిక్షణనిప్పించి వారి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కుట్టుమిషన్లు అందిస్తున్నారు. అదేవిధంగా యువతకు చేతివృత్తులపై శిక్షణనిప్పించి వారి జీవనోపాధులకు బాటలు వేస్తున్నారు. గ్రామీణ మహిళలకు పశుపోషణకు కూడా తమవంతు సహకారమందిస్తున్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు నిత్యావసరాలను అందించి దాతృత్వం చాటుకున్నారు. కరోనా కాలంలో ప్రజలకు ఉచితంగా మాస్కులు,శానిటైజర్లు, మందులను అందించారు. గోదావరి వరదల సమయంలో వరద బాధితులకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. పునరావాస కేంద్రాలలోని బాధితులకు భోజనంతో పాటుగా ఇతర వసతులు కల్పించారు. వరదల అనంతరం బాధిత కుటుంబాలకు నిత్యావసరాలను అందించి ఆదుకున్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా అందిస్తున్న సేవా కార్యక్రమాలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో ప్రశంసలు దక్కుతున్నాయి. రోటరీ కార్పొరేట్ క్లబ్‌లలో రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా ప్రతి ఏటా ముందు వరుసలో నిలుస్తుంది. ఇటీవల గుంటూరులో నిర్వహించిన రోటరీ డిస్ట్రిక్ట్ మీట్‌లో ఈ క్లబ్‌కు వివిధ విభాగాలలో 30 అవార్డులు దక్కాయి. సామాజిక సేవా కార్యక్రమాలలో 7 విభాగాలలో ప్రథమశ్రేణిలో నిలిచాయి. రానున్న రోజులలో కూడా ప్రజలకు మరింత సేవ చేసేందుకు ప్రణాళికబద్ధంగా రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా చర్యలు తీసుకుంటుంది.

ఐటీసీ సహకారంతోనే..

ఐటీసీ సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోంది. విద్య, వైద్యం, పేదరిక నిర్మూలన, మౌలికవసతుల కల్పన, సామాజిక చైతన్యం వంటి కార్యక్రమాలతో క్లబ్ ముందుకు సాగుతోంది. క్లబ్ సేవలను గుర్తించి ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ అవార్డులు దక్కాయి. సామాజిక అవసరాలకు అనుగుణంగా క్లబ్ తన బాధ్యతలను నిర్వహిస్తుంది.

– టి.సూర్యభాస్కర్‌రావు, క్లబ్ అధ్యక్షుడు

గిరిజనుల జీవితాల్లో కాంతులు



సమావేశంలో మాట్లాడుతున్న విప్ రేగా కాంతారావు

మణుగూరురూరల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పోడుభూముల పట్టాలతో గిరిజనరుల జీవితాల్లో కాంతులు వెదజల్లనున్నాయని పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. శనివారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 50,595 మంది గిరిజన పోడు రైతులకు 1,51,195 ఎకరాల భూమికి పట్టాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. పట్టాలపొందిన వారికి రైతుబంధు వర్తింపజేయనున్నట్లు తెలిపారు. 75ఏళ్లల్లో సాధ్యం కానీ అభివృద్ధి కేవలం తొమ్మిదేండ్లలో సాధించిన ఘనుడు సీఎం కేసీఆర్ అన్నారు. సమావేశంలో మణుగూరు జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, బీఆర్‌ఎస్ నాయకులు అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, ఎడ్ల శ్రీనివాస్, కోలేటి భవానిశంకర్, కుర్రి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా ప్రచారం చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పార్టీ సోషల్ మీడియా వారియర్స్‌కు పిలుపునిచ్చారు. శనివారం గుట్టమల్లారంలోని హనుమాన్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో బీఆర్‌ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గ అధ్యక్షుడు యాంపాటి సందీప్ రెడ్డి, నియోజకవర్గంలోని అన్ని మండలాల సోషల్ మీడియా అధ్యక్షుడు, సోషల్ మీడియా వారియర్స్, యువజన విభాగం, విద్యార్థి విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంఘాల బలోపేతానికి కృషి



అన్నపురెడ్డిపల్లి: సహకార సంఘం పతాకానికి వందనం చేస్తున్న బోయినపల్లి సుధాకర్

మణుగూరురూరల్: సహకార సంఘాల బలోపేతానికి సీఎం కేసీఆర్ ప్రత్యేక కృషి చేస్తున్నారని పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. మణుగూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రేగా కాంతారావు ముఖ్య అతిథిగా హాజరై సహకార సంస్థ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మణుగూరు జెడ్పీటీసీ పోశం నరసింహారావు, బీఆర్‌ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు ముత్యంబాబు, అడపా అప్పారావు, యువజన నియోజకవర్గ అధ్యక్షుడు మట్టపల్లి సాగర్, సొసైటీ వైస్ చైర్మన్ దొండేటి రామ్మోహన్ రావు, సొసైటీ డైరెక్టర్లు మామిడిపల్లి సీతారాములు, గుమ్మల రాంబాబు, కురం సతీష్, ఉడతానేని రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి: మండల పరిధిలోని గుంపెన ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో సహకార సంఘాల దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ బోయినపల్లి సుధాకర్ సహకార సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సహకార సంఘాలు రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సెక్రటరీ సున్నం వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

118 శాతం బొగ్గు ఉత్పత్తి



సమావేశంలో మాట్లాడుతున్న ఏరియా జీఎం రాంచందర్

మణుగూరురూరల్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా జూన్ నెలకు నిర్దేశించిన లక్ష్యానికిగాను 118శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. శనివారం ఏరియా జీఎం కార్యాలయ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఉత్పత్తి, ఉత్పాదకతల వివరాలను తెలిపారు. జూన్ నెలకు ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 9లక్షల 98వేల 500టన్నులకు గాను 12లక్షల 79వేల 325 టన్నులతో 118శాతం ఉత్పత్తిని సాధించామన్నారు. జూన్ నెల ఓబీ వెలికితీత లక్ష్యం 13లక్షల క్యూబిక్ మీటర్లకు గాను 12.63లక్షల క్యూబిక్ మీటర్లతో 97శాతం నమోదం చేయడం జరిగిందన్నారు. జూన్ నెలలో మొత్తంగా 12లక్షల 352టన్నుల బొగ్గు రవాణా చేసినట్లు తెలిపారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతల లక్ష్య సాధనకు ఉద్యోగులు, అధికారులు, సూపర్‌వైజర్లు, కార్మిక సంఘాల నాయకులు సమష్టిగా కృషే కారణమని అన్నారు. ఇందుకు వారందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. సమావేశంలో ఏజెంట్ కేపీయూజీ నాగేశ్వరరావు, ఏజీఎం సివిల్ వెంకటేశ్వర్లు, ఇంజనీర్ నర్సిరెడ్డి, డీజీఎం (పర్సనల్) ఎస్.రమేష్, మణుగూరు ఓసీ పీఓ శ్రీనివాసచారి, డీజీఎం ఐఈడీ వెంకట్రావు, డీవైసీఎంఓ మేరికుమారి, ఫినాన్స్ మేనేజర్ అనురాధ, సీనియర్ ఎస్టేట్స్ అధికారి బాబుల్ రాజ్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షబ్బీరుద్దీన్, సీనియర్ పర్సనల్ అధికారి ఎస్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

మణుగూరురూరల్: మండల పరిధిలోని విజయనగరం గ్రామానికి చెందిన కంపెర్ల పుల్లారావు తండ్రి ముత్తయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.5వేలను మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు తాళ్లపల్లి యాదగిరిగౌడ్, వట్టం రాంబాబు, తాతా రమణ, యువజన మండల అధ్యక్షులు హర్షనాయుడు పాల్గొన్నారు.

మీసేవ సెంటర్ ప్రారంభం

కరకగూడెం: మండల పరిధిలోని అనంతారం గ్రామంలో నూతనంగా ఏర్పాటైన మీసేవ సెంటర్ను ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని, మీ సేవా కేంద్రాన్ని ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

'భద్రాచలంలో బీఆర్‌ఎస్‌దే గెలుపు'

భద్రాచలం: భద్రాచలం నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి పోటీ చేయటమే కాకుండా తప్పకుండా గెలుస్తారని టీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు అరికెల తిరుపతిరావు, కొండిశెట్టి కృష్ణమూర్తిలు ధీమా వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకూ చేర్చాలని సూచించారు. ప్రతి పోలింగ్ బూత్‌కూ ఇన్‌చార్జ్‌లను, వార్డు కమిటీలను నియమించి పార్టీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో మాజీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మానె రామకృష్ణ, నాయకులు యశోద నగేష్, అధికార ప్రతినిధి బల్లా రాంబాబు, తాళ్ల రవికుమార్ చింతాడి రామకష్ణ, మామిడి పుల్లారావు, మల్లెల లోకేష్, చాట్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం విజయవంతం

దుమ్ముగూడెం: మండలంలోని ఆర్లగూడెం ఆశ్రమ పాఠశాలలో నేషనల్ హ్యూమన్ రైట్స్ గుజ్జుల వేణు గోపాల్ రెడ్డి, సీపీఐ పార్టీ జిల్లా సమితి కలిసి సముక్తంగా శనివారం ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. సుమారు 200 మంది ప్రజలతో పాటు ఆశ్రమ పాఠశాలలో లోని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నీరజ మల్టీస్పెషాలిటీ హాస్పటల్ వైద్యులు శ్రీకాంత్ రెడ్డి, సబితా రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఆశ్రమ పాఠశాల ప్రధాన ఉపాధాయులు ఐ.రామారావు, ఉపాధ్యాయులు వసంత్, సీనియర్ అసిస్టెంట్ జి.రమేష్, గంగరాజులు, వెంకటేష్, ఆర్లగూడెం ఎంపీటీసీ పాయం లలిత, నాయకులు నోముల రామిరెడ్డి, తాటిపూడి రమేష్, కోర్స రమేష్, పాయం రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా గ్రూప్–4 పరీక్ష



పరీక్ష కేంద్రంలో పరిశీలిస్తున్న భద్రాచలం ఏఎస్పీ

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలో నిర్వహించిన టీఎస్‌పీఎస్సీ గ్రూప్–4 పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. పట్టణంలో ఏర్పాటు చేసి 12 కేంద్రాలలో రెండు పూటలా పరీక్షలు నిర్వహించారు. ఉదయం నిర్వహించిన పరీక్షకు 4,176 మంది అభ్యర్థులకు 3,319 హాజరుకాగా 857 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షకు 3,295 మంది హాజరుకాగా 881 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద భద్రతను ఏఎస్పీ పరితోష్ పంకజ్ పర్యవేక్షించారు.


అభ్యర్థికి అస్వస్థత..

భద్రాచలం పట్టణంలో ఎస్ఎస్ఎమ్ పాఠశాలలో గ్రూప్–4 పరీక్ష రాస్తున్న ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం చింతగూడెం గ్రామానికి చెందిన దుర్గం నరేష్ తీవ్ర అస్వస్థతకు గురై కిందపడిపోయాడు. గుర్తించిన అధికారులు భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న అభ్యర్థిని భద్రాచలం ఆర్డీఓ రత్నకల్యాణి, ఏఓ రామకృష్ణ పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వైద్యం పొందుతున్న అభ్యర్థికి అందుబాటులో ఉండేందుకు అధికారులు ఓ కానిస్టేబుల్‌ను నియమించారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

దమ్మపేట: అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలో తాగునీటి సమస్య ఎక్కడున్నా తెలుసుకుని, వెంటనే పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మిషన్ భగీరథ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. శనివారం మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్, సూపరింటెండెంట్ ఇంజనీర్ సదాశివకుమార్, ఎమ్మెల్యేను ఆయన నివాసం తాటిసుబ్బన్నగూడెంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారితో మాట్లాడుతూ.. నియోజకవర్గంలో తాగునీటి సమస్య అనేది ఏ ఒక్క గ్రామంలో తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అధికారులతో పలు విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో సృజనాత్మకత



వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభిస్తున్న జీఎం కేవీ థాలే

అశ్వాపురం: వైజ్ఞానిక ప్రదర్శనల వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆలోచన పెరిగి ఉత్సాహవంతులుగా మారుతారని మణుగూరు భారజల కర్మాగారం జీఎం కేవీ.థాలే అన్నారు. మండల కేంద్రంలోని గౌతమీనగర్ కాలనీలోని అణుశక్తి కేంద్రీయ విద్యాలయంలో (ఏఈసీఎస్) వైజ్ఞానిక ప్రదర్శన పోటీల కార్యక్రమం శనివారం నిర్వహించారు. జీఎం కేవీ థాలే పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శన పోటీల వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న ఆలోచన శక్తి, సామర్థ్యాలు బయటకు వస్తాయన్నారు. విద్యార్థులకు నూతన శాస్త్రీయ పరికరాలు, సూత్రాలకు సాన్నిహిత్యం, భరోసా కలిగి ఆ శాస్త్రాలలో అవగాహన పెరుగుతుందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను విద్యార్థులు వారి తల్లిదండ్రులు తిలకించారు. పోటీల్లోని విజేతలు ఆలిండియా స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ప్రిన్సిపాల్ రాజశేఖర్‌రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి మహిళా క్లబ్ వితరణ

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణం కూనవరం రోడ్డులోని సరోజమ్మ వృద్ధాశ్రమానికి మణుగూరు సింగరేణి మహిళా క్లబ్ ఆధ్వర్యంలో శనివారం వితరణ అందజేశారు. ఆశ్రమాన్ని సందర్శించి సుమారు రూ.36 వేల విలువ చేసే నైటీలు, చీరలు, పండ్లను నిర్వాహకురాలు సరోజమ్మకు అందజేశారు. సుమ రాంచందర్, అనిత, సువర్ణ, స్వర్ణ, ప్రసన్న, అరుణ, సరిత, లక్ష్మి, నళిని, వాణి పాల్గొన్నారు.

సేవా దృక్పథాన్ని అలవరుచుకోవాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ దంపతులు

భద్రాచలంఅర్బన్: ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవరుచుకోవాలని రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ బూసిరెడ్డి శంకర్‌రెడ్డి పేర్కొన్నారు. భద్రాచలం పట్టణంలో శనివారం జరిగిన రోటరీ క్లబ్ 3150కు 2023–24 జిల్లా గవర్నర్‌గా డాక్టర్ బూసి రెడ్డి శంకర్‌రెడ్డి చేయనున్న ప్రమాణ స్వీకరోత్సవానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం ఐటీసీ పీఎస్‌పీడీ వైస్ ప్రెసిడెంట్, యూనిట్ హెడ్ సిద్ధార్థ మహంతి, డీజీఈ అబ్రహం, పాస్ట్ గవర్నర్ రాజశేఖర్ రెడ్డిలు పాల్గొన్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి డీజీఈ అబ్రహం అధ్యక్ష వహించి, పాస్ట్ గవర్నర్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదగా నూతన గవర్నర్ డాక్టర్ బూసిరెడ్డి శంకర్‌రెడ్డికి బాధ్యతలను అప్పగించారు. కాగా, భద్రాచలం రోటరీ క్లబ్ ఆఫ్ రివర్ సైడ్ నూతన అధ్యక్షుడిగా నాగార్జునరెడ్డితో పాటు నూతన కార్యదర్శి, సభ్యుల ఎన్నిక జరిగింది. కార్యక్రమం ముగింపు సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన రోటరీ క్లబ్ ఆఫ్ మ్యావరిక్స్ ఆధ్వర్యంలో సింగిల్ చైల్డ్ పేరెంట్స్‌కి నెలనెలా రూ.1000 సాయంతో పాటు 10వ తరగతి వరకు ఉచితంగా అటు ప్రభుత్వ పాఠశాలలతో పాటు, ప్రైవేట్ పాఠశాలలో చదివించే విధంగా కార్యచరణను రూపొందించారు. 11 మంది అర్హులైన చిన్నారులకు ఈ సహాయాన్ని అందించారు. ఇందుకు అర్హులైన చిన్నారులు ఉంటే రోటరీ క్లబ్‌ను ఆశ్రయించవచ్చని వక్తలు తెలియజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఇన్ భద్రా ఎలక్ట్ అధ్యక్షుడు జయంత్ కుమార్ దాస్, ఐటీసీ హెచ్‌ఆర్ యూనిట్ హెడ్ శ్యామ్‌కిరణ్, మేనేజర్లు చాంద్ బాషా, మరడాన శ్రీనివాస్, చంగళరావు, గుత్తేదారులు పాకాల దుర్గాప్రసాద్, జీవీ రెడ్డి, వీర్రాజు, డీపీ రెడ్డి, బీవీ రమణా రెడ్డి, తోకల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

జాతీయ వైద్యుల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. మండలాల్లో ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్లను ఘనంగా సన్మానించారు. మరిన్ని సేవా కార్యక్రమాలు అందించాలని ఆశించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి వారికి వైద్య సేవలు అందించడంలో ఉన్న సంతోషం మరొక వృత్తిలో ఉండదన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిసారని అభిప్రాయపడ్డారు. కార్యక్రమాల్లో పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



బూర్గంపాడు: వైద్యుడిని సన్మానిస్తున్న ఐటీసీ పీఎస్‌పీడీ యూనిట్‌హెడ్ మొహంతి



మణుగూరురూరల్: డాక్టర్ శేషగిరిరావును సన్మానిస్తున్న ఏరియా జీఎం రాంచందర్



చర్ల: సత్యనారాయణపురం వైద్యశాలలో కేక్ కట్ చేస్తున్న వైద్యాధికారిణి దివ్యనయన



భద్రాచలంఅర్బన్: వైద్యులను సన్మానిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు



మణగూరురూరల్: వైద్యులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు